క్లుప్తంగా

టార్పాలిన్లు అందజేత



టార్పాలిన్లు పంపిణీ చేస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

మోత్కూరు : ఇటీవల ఈదురుగాలులకు ఇంటి పైకప్పులు లేచిపోయిన జంగాల కాలనీకి చెందిన పలువురికి బుధవారం ఇండియన్ రెడ్‌క్రాస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆ సంస్థ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహా రెడ్డి టార్పాలిన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా డైరెక్టర్లు పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎన్.చారి, మండల ప్రధాన కార్యదర్శి మెట్టు మంగేష్, ఉపాధ్యక్షుడు ముప్పా వెంకట్‌రెడ్డి, కోశాధికారి బుస్సా రవి, చేపూరి అనిల్, గుండు ప్రసాద్, అహ్మద్, బాలెంల మధు, యూత్‌వింగ్ జిల్లా అధ్యక్షులు బీసు మచ్చగిరి, చేతరాశి అంజయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా పర్యటనను జయప్రదం చేయాలి

రామన్నపేట : భువనగిరిలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పాల్గొననున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి కోరారు. బుధవారం మండలకేంద్రంలోని స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. బహిరంగ సభకు పార్టీ నాయకులు, అభిమానులు స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు. సమావేశంలో కొమ్ము యాదయ్య, కూనూరు సుధాకర్, నకిరేకంటి సుదర్శన్, చిన్నపాక స్వామి, సుర్వి హరిబాబు, సైదులు, బోయ యాదగిరి, నరేష్, సైదులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగలంతా బీజేపీకి ఓటేయాలి

చౌటుప్పల్ : మాదిగలంతా బీజేపీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి అన్నారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో బుధవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల ప్రయోజనాల కోసం దేశంలో బీజేపీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భువనగిరి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మున్సిపల్ కన్వీనర్‌గా లక్కారం గ్రామానికి చెందిన ఊదరి శ్రీకాంత్‌ను నియమించారు. సమావేశంలో ఎర్ర శ్రావణ్, దిలీప్, శివాజీ, కడుపు శ్రావణ్, సుక్క ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

రామన్నపేట : ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎస్ఐ పి.మల్లయ్య అన్నారు. బుధవారం రామన్నపేట, ఇంద్రపాలనగరం గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలింగ్ బూత్‌ల వద్ద నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించబోమన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పల్లెర్ల గ్రామంలో బుధవారం పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దొమ్మేటి నాగరాజు మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య విలువను కాపాడాలని సూచించారు.

బార్ అసోసియేషన్ సమావేశం

చౌటుప్పల్ : చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ సమావేశాన్ని బుధవారం పట్టణంలని కోర్టు ఆవరణలో గల బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై చర్చించారు. చౌటుప్పల్‌లో అదనపు కోర్టు ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రతినిధులు రాపోలు వేణు, తాడూరి పరమేష్, మక్తల్ నర్సింహ్మా, పడమటి మహిపాల్ రెడ్డి, జక్కర్తి శేఖర్, శ్రీశైలం, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, రాధాకృష్ణ, రవీందర్, ఖయ్యూం, శ్రీకాంత్, పరమేష్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

'చామల'ను గెలిపించాలి



ఓటు అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరి రూరల్ : కాంగెస్ర్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని బండసోమారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ, మాజి సర్పంచ్ నాణెం పద్మ కష్ణగౌడ్, నాయకులు సైరెడ్డి మోహన్‌రెడ్డి, శోకం రాజశేఖర్, సుర్వంగ మాధవి ఐలయ్య, యాట రమేష్, మజ్జిగ కుమార్, గుండాల సత్యనారాయణ పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

బొమ్మలరామారం : అకాలం వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు, నాగినేనిపల్లి ఎంపీటీసీ పక్కీరు రాజేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కొలను చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, రవిశంకర్, జగ్గర్ల ఆనంద్ గౌడ్, మహేష్ గౌడ్, గోపాల్ గౌడ్, గంగాదేవి శ్రీశైలం, గుండోజి మోహన్ రావు పాల్గొన్నారు.



బొమ్మలరామారం : తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు



మోటకొండూర్ : కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

మద్దతు ధర చెల్లించాలి

ఆత్మకూరు(ఎం): అకాల వర్షాలకు తడిసిన ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, నాయకులు కోరె భిక్షపతి, బీసు ధనలక్ష్మి, సోలిపురం అరుణ, నాతి రాజు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

మోత్కూరు : అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. బుధవారం పాలడుగు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, చంద్రయ్య, సోమరాజ్, సైదులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

మోటకొండూర్: అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తీగల సాగర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు బొలగాని జయరాములు, పోశెట్టి, చిన్నబత్తిని రోమన్, బండెల పోషయ్య, సాయిలు, మామిడాల కనకయ్య, మొగిలిపాక నరసింహ, శ్రీనివాస్, అనిల్, బొట్ల హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ బస్సు యాత్రతో కాంగ్రెస్‌లో వణుకు

- జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

భువనగిరి రూరల్ : కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రతో కాంగ్రెస్‌లో వణుకు మొదలైందని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. మండలంలోని అనంతారం, హన్మపురం, బస్వాపురం, ముత్తిరెడ్డి గూడెం, కూనూరు, చందుపట్ల, వీరవెల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పని ఐపోయిందనుకున్న వారందరికీ ప్రజలు బ్రహ్మరథం పడుతుండడంతో అధికార పక్షంలో గుబులు మొదలైందన్నారు. కేసీఆర్ ప్రజల్లోకి రావడంతోనే రైతుబంధు విడుదల చేశారన్నారు. సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, కొలపుల అమరేందర్, మండల అధ్యక్షుడు జనగాం పాండు, మధుసూదన్‌రెడ్డి, స్వామి యాదవ్, శ్రీనివాస్, వెంకటేశ్ గౌడ్, రమేష్ గౌడ్, ఎడ్ల సత్తిరెడ్డి, జడల అమరేందర్ గౌడ్, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

భువనగిరి రూరల్ : బస్వాపురం ప్రాజెక్టు భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం బీఎస్ తిమ్మాపురం గ్రామస్తులు బుధవారం తహశీల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూ నిర్వాసితుల జేఏసీ నాయకుడు వల్దాస్ రాజ్ కాళభైరవ మాట్లాడుతూ 107 సర్వే నంబర్‌లోని ప్లాట్లను కొంతమంది కబ్జా చేస్తున్నారని వారి నుంచి రక్షించాలని కోరారు. కార్యక్రమంలో భూ నిర్వాసితులు వల్లందాస్ గండయ్య, బాలు, బాను, పిన్నం గణేష్, బి.ఆగాచారి, శంకరయ్య, నరేష్, నవీన్, చంద్రాచారి, శ్రీను పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ

భువనగిరిటౌన్ : ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ప్రభుత్వం ఖూనీ చేస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డీజీ నర్సింగరావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఖాజీ మహల్, జంఖానా గూడ, జలీల్ పురలో సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశాన్ని హిందూ దేశంగా మార్చాలానే ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తుందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, మాధవి, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వనం రాజు, ఎల్లయ్య, చింతల శివ,ఎండీ. సలీమ్ ,అంజయ్య, కల్లూరి నాగమణి, బోడ భాగ్య,మారన్న పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : ప్రచారం చేస్తున్న సీపీఎం నాయకులు

మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

భూదాన్‌పోచంపల్లి: కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపి ప్రజాసామ్యాన్ని కాపాడాలని సీఐటీయూ ఆలిండియా నాయకుడు సాయిబాబా అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో సీపెం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నేతాజీ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్, కొండమడుగు నర్సింహ, వెంకటేశం, కూరపాటి రమేష్, అంజిరెడ్డి, పగిళ్ల లింగారెడ్డి, ప్రసాదం విష్ణు, రాంచంద్రారెడ్డి, మంచాల మధు, గూడురు బుచ్చిరెడ్డి, భిక్షపతి పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర

ఆలేరురూరల్ : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తీగల సాగర్ అన్నారు. పట్టణకేంద్రంలోని బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరరావు, కిషోర్, మంగ నర్సింహులు, ఎంఏ ఇక్బాల్, పోషెట్టి, వెంకటేష్, రమేష్, మల్లేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

వలిగొండ : ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సీపీ ఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి ఐలయ్య అన్నారు. బుధవారం సీపీఎం నాయకులతో కలిసి మండలంలోని వెల్వర్తి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాటూరి బాలరాజు, సిర్పంగి స్వామి,కల్యూరి ముత్యాలు, కల్యూరి వాసు, వేముల జ్యోతిబసు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో బుధవారం ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనరు, ప్రభాకర్, కొంపెల్లి ముత్తమ్మ, సోమరాజు, సైదులు, వడ్డేపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలి

భువనగిరి : హిందుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహాయ కార్యదర్శి తోట భాను ప్రసాద్, భజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ మేకల భాను ప్రసాద్ అన్నారు. అయోధ్య అక్షింతల పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో స్థానిక వినాయక చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భజరంగ్‌దళ్ జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం, జిల్లా గో రక్ష ప్రముఖ్ పోన్నాల వినయ్, నాయకులు నవీన్, అక్షయ్, వేణు, సతీష్, భరత్, బాలరాజ్, పూస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మ దహనం

సంస్థాన్ నారాయణపురం: శ్రీరాముడిపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో మండలకేంద్రంలో బుధవారం అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు ఉష్కాగుల గిరిబాబు, కట్కూరి శ్రీకాంత్, గూడూరు మంజునాథ్, సాయి, గణేష్, అమర్‌నాథ్, వినయ్, నరేష్, నవీన్, కిరణ్ తదితరలున్నారు.



భూదాన్‌పోచంపల్లి : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న భజరంగ్‌దళ్, వీహెచ్‌పీ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : శ్రీరాముడిపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ భజరంగ్‌దళ్, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు కటకం తుకారాం, బడుగు శివ, పట్టణ అధ్యక్షుడు చిట్టిమల్ల ప్రవీణ్, దుర్వాసులు, రుద్ర పాండురంగశాస్త్రి, చిక్క విష్ణు, ఎలగందుల నర్సింహ, నరహరి, పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పంటల పరిశీలన

ఆలేరురూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షాలతో దెబ్బతిన పంటలను మండల వ్యవసాయ విస్తరణ అధికారి దీప్తి, ఉద్యానవన క్లస్టర్ అధికారి సైదులు బుధవారం పరిశీలించారు. దాదాపు 81 ఎకరాల్లో మామిడి తోట, 23 ఎకరాల్లో వరి పంట, రెండు ఎకరాల్లో నిమ్మతోటలకు నష్టం వాటిల్లినట్లు అంచనా వేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివకుమార్, రైతులు సంపత్, శంకర్, సందీప్, శ్రీను పాల్గొన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

యాదగిరిగుట్ట : ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి జారీ పడి ఓ గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల ప్రకారం.. ము న్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లిలో తోట ఆంజనేయులు బుధవారం తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. దీంతో అతడికి తీవ్రగాయాలయ్యాయి. అక్కడే ఉన్న తోటి కార్మికులు ఆంజనేయులును ఆస్పత్రికి తరలించారు.

ఎండీ జహంగీర్‌కు అండగా నిలవాలి

చౌటుప్పల్ : వృత్తిదారులంతా సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ. జహంగీర్‌కు అండగా నిలవాలని రాష్ట్ర వృత్తిసంఘాల కో-కన్వీనర్ పైళ్ల ఆశయ్య అన్నారు. పట్టణ కేంద్రంలోని రంగారెడ్డి స్మారక భవనంలో బుధవారం వృత్తిదారుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాగీరు కిష్టయ్య, గంజి మురళి, నర్సింహ, దశరథ, నర్సింహ, స్వామి, లక్ష్మయ్య, అశోక్, రాజయ్య పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవం

చౌటుప్పల్ : శ్రీకాలాడి ఆది శంకర మఠం తెలంగాణ రాష్ట్ర ట్రస్టు చైర్మన్‌గా నియమితులైన చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన బొబ్బిళ్ల మురళి బుధవారం హైదరాబాద్‌లోని ట్రస్టు కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. శ్రీశ్రీ స్వామిని దేవీ జ్ఞానాంబ నిషితానందగిరి ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి శ్రీఉన్నికృష్ణన్, గుర్రం వెంకటేశం, చెరుకు లింగస్వామి, విగ్నేష్ ఉన్నారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలని ధర్నా

అడ్డగూడూరు : మండలంలోని చౌల్లరామారం గ్రామంలోని ఐకేపి కేంద్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ పలువురు రైతులు వలిగొండ - తొర్రూర్ జాతీయ రహదారిపై ధాన్యం పోసి నిరసన తెలిపారు. పోలీసులు , రెవెన్యూ అధికారులు రైతులకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండంలోని ఆరూర్ గ్రామానికి చెందిన పంచాయతీ సిబ్బంది కాషపాక యాదయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ. 6 వేలు, బీజేపీ నాయకుడు సీఎన్ రెడ్డి రూ. 5 వేలు, కాంగ్రెస్ నాయకులు వాకిటి అనంత రెడ్డి రూ.5 వేలు,తుమ్మల శ్రీనివాస్ రూ.5 వేలు , చిట్టెడి జనార్దన్ రెడ్డి రూ.3 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొడితాల నాగరాజు, మర్రి వెంకటేశం, బండ నరేష్, జక్కిడి శ్రీనివాస్ రెడ్డి, బుర్ర నర్సింహ, సుక్క ముత్యాలు, కొప్పుల బాల రాజు, చంద్రయ్య, భిక్షపతి, ప్రమోద్ కుమార్, రాం దాసు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన పెంట లక్ష్మి మృతి చెందింది. బుధవారం ఇంజ నర్సయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంజ నరేష్ రూ. 5వేల ఆర్థికసాయాన్ని బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాకల్ల శ్రీకాంత్, ఇంజ శ్రీరాములు, నాగయ్య, బాబు, ఆంజనేయులు, సిద్దులు, సుధకార్, రాజయ్య, దామోదర్, శంకరయ్య పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఆత్మకూరు(ఎం): మండలంలో వాహనాల తనిఖీని పోలీసులు ముమ్మరం చేశారు. బబుధవారం ప్లెయింగ్ స్కాడ్ అధికారి ఎండీ షఫీయోద్దీన్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. వాహన ధృవ పత్రాలను పరిశీలించి వదిలి పెట్టారు.

మోదీ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టడం ఖాయం

- బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

మోత్కూరు : కేంద్రంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఎక్కడ ప్రచారంలో పాల్గొన్న ఢిల్లీలో రాబోయేది నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని ప్రజల్లో బలంగా వినిపిస్తుందని అన్నారు. ఉద్యమకారుడిగా, సామాజిక సేవకుడిగా, డాక్టర్‌గా తన సేవలను ప్రజలు గుర్తించి ఆదరించాలని కోరారు. తాను ఎంపీగా చేసిన పనులే కాదు చేయబోయే పనులను కర పత్రం విడుదల చేసి చెబుతున్నానన్నారు. కాంగ్రెస్ నాయకులకు ఓటమి భయం పట్టుకుందన్నారు. తాను లక్ష మెజార్టీతో ఎంపీగా గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, నియోజకవర్గ కన్వీనర్ కె.రవికుమార్, కె.నాగార్జునరెడ్డి, దొంతి నర్సింహ్మారెడ్డి, గౌరు శ్రీనివాస్, కూరాకుల వెంకన్న, మండల, పట్టణ నాయకులు పోచం సోమయ్య, సజ్జనం మనోహర్, ధీట్ సందీప్, చేకూరి మల్లేష్, అంజయ్య, చాడ మంజుల, గూడ మధుసూదన్, ఎడ్ల రాము, సోమేశ్వరి, కందుకూరి ప్రకాష్, గుంటి సతీష్, దశరథ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

గుండాల : అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు రావుల మల్లేష్, బండ రమేష్‌రెడ్డి, లక్ష్మణ్, రాజు, రాంరెడ్డి, విజయ్‌రెడ్డి, వివాకర్‌రెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న బూర నర్సయ్య గౌడ్

ఓర్వలేకనే కాంగ్రెస్ దుష్ప్రచారం

ఆలేరురూరల్ : బీజేపీకి లభిస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు , దుష్ప్రచారాలు చేస్తున్నారని బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీజేపీ రాజ్యాంగాన్ని బలోపేతం చేసిందన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్‌లు రద్దు చేస్తుందని కావాలనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో దుష్ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, చెరిగె శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జహంగీర్, పట్టణ అధ్యక్షుడు గంగేష్, పులిపలుపుల మహేష్, కళ్లెం రాజు, నరేందర్, శ్రుజన్, సిద్దులు, భాస్కర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని భువనగిరి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించిన అనంతరం మాట్లాడారు. భువనగిరి ఎంపీగా తనను గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజల ఆశయాలను నెరవేరుస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, రాంరెడ్డి, పడాల శ్రీనువాస్, శ్రీనువాస్ గౌడ్, బొట్టు అబ్బయ్య పాల్గొన్నారు.

'బూర' ను గెలిపించాలని బైక్ ర్యాలీ

భువనగిరి: బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం బైకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, నాయకులు బలరాం, శ్రీశైలం, నీలం రమేష్, సుర్వి శ్రీనివాస్, సతీష్, పచ్చెందుల బలరాం తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి మల్లేశం అన్నారు. బుధవారం మండలంలోని కనుముకుల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఐకేపీ కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సుర్కంటి రంగారెడ్డి, మేకల చొక్కారెడ్డి, రాజుయాదవ్, బైరు వెంకటేశ్‌గౌడ్, అంజయ్య, కొత్త నవీన్, భాను పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలో బుధవారం బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య , వెంకటేశం, తాటిపాముల శివక్రిష్ణ, వనం అంజయ్య, బండ మధుకర్‌రెడ్డి, మత్యాల స్వామి, శ్రీనివాస్, ముగ్గు నర్సింహ, కాలేరు హరికిషన్, బైరబోయిన రమేష్, పెండెం శ్రీనివాస్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపల్ కేంద్రంలోని 30, 31, 34, 35, 37, 38వ బూత్‌లలోని కాలనీలలో బుధవారం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, భూపాల్‌రెడ్డి, బత్తుల జంగయ్య, సురేందర్‌రెడ్డి, భిక్షమాచారి, భిక్షపతి పాల్గొన్నారు.

అవినీతి మోదీ సర్కార్‌ను గద్దెదింపాలి



తుర్కపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

తుర్కపల్లి: అవినీతి మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గడీల పాలను బద్దలు కొట్టి ప్రజ పాలను అందించిన ప్రజలు రాబోయే ఎన్నికల్లో మతతత్వ పార్టీ అయిన బీజేపీని కూడా బొద్ద పెట్టాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గంధమల్ల రిజర్వాయర్‌ను 1.2 టీఎంసీలుగా మార్చడానికి సర్వే పనులు కూడా పూర్తియ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడిపాటి మధుసూదన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు చైతన్యమహేందర్‌రెడ్డి, పలుగుల శ్రీనివాస్, ఎలగల రాజయ్య, ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, రాజారాంనాయక్, వినోద్‌నాయక్, నిఖిల్‌గౌడ్, సత్యనారాయణ, వెంకటేశ్, కిష్టయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో సైతం పగ్గాలు చేపడితే అభివృద్ధి పనులు మరింత వేగంగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, ఎంపీటీసీ ఈదమ్మ, సునీత, ఎనగండ్ల సుధాకర్, రామిడి జంగారెడ్డి, చీర్ల రాజేశ్వర్, మర్రి కృష్ణారెడ్డి, మోకు మధుసూదన్ రెడ్డి, రామస్వామి, దేశెట్టి చంద్రశేఖర్, రామిడి శ్రవణ్ ప్రసాద్‌రెడ్డి, మహదేవుని రాజు,యావపూర్ రాజు నాయక్, కృష్ణారెడ్డి, రామిడి రాంరెడ్డి, రాజేష్ పైలెట్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఏనుగు కొండల్ రెడ్డి బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా



యాదగిరిగుట్ట : కేక్ కట్ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: ప్రజల కోసం నాయకుడిగా కాదు సేవకుడిగా పని చేస్తానని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన జన్మదినం సందర్భంగా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని సతీమణి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠద్వారం వద్ద నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పాపట్ల నరహరి, రాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, మిట్ట వెంకటయ్యగౌడ్, మారెడ్డి కొండల్‌రెడ్డి, గునగంటి బాబురావు, కొన్యాల నర్సింహారెడ్డి, కవిడే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధైర్యపడొద్దని తాను అండగా ఉంటానని డీసీసీబీ చైర్మన్, టిస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వంగపల్లి గ్రామంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, కర్రె వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, సురేష్ రెడ్డి, బీరయ్య, కవిడె మహేందర్ పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైంది

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్

అడ్డగూడూరు : కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాలు బీఆర్ఎస్ గెలుచుకుంటుదన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిందన్నారు. కేసీఆర్ బస్సు యాత్ర చూసి కాంగ్రెస్ పార్టీలో వణుకు మొదలైందన్నారు. భువనగిరి ఖిలాపై గులాబీ జెండా ఎరగేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, పొన్నాల వెంకటేశ్వర్లు, నాగులపల్లి దేవగిరి, అథోణి, జనార్ధన్‌రెడ్డి, నరేష్, నంరేదర్ , సైదులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గాదరి కిశోర్ కుమార్

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మాజీ ఎంపీటీసీ కైరంకొండ వినోద్ బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు గడ్డమీది మాధవులుగౌడ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి భిక్షం బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, నాయకులు ముద్దసాని సిద్దులు, కట్టెకోల హన్మంతు గౌడ్, నాగం లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి

భూదాన్‌పోచంపల్లి : పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కుమార్తె కీర్తిరెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, తడక రమేశ్, గునిగంటి రమేశ్‌గౌడ్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు బోగ భానుమతివిష్ణు, మోటె రజిత రాజు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి కుమార్తె కీర్తిరెడ్డి